www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**21T(A)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు:**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి **15** ని॥లు, జవాబులు వ్రాయడానికి **2.30** గంటలు కేటాయించబడింది.
2. పార్టు – **A** ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు వ్రాయాలి.
3. పార్టు – **A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకెళ్ళవచ్చు.
4. **Map** మరియు **Part - B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

---

## Part - A

www.sakshieducation.com

***Time : 2 hours*** ***Marks : 30***

### SECTION - I

*4×1=4*

**సూచనలు :**

(*i*) **అన్ని** ప్రశ్నలకు జవాబులివ్వండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

**1.** పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ఏవేని రెండు నినాదాలు వ్రాయుము.

**2.** WTO ను విస్తరింపుము.

**3** "అభివృద్ధికి సంబంధించి ఇద్దరు వ్యక్తులకు లేదా బృందాలకు పరస్పర విరుద్ధమైన కోరికలు ఉండవచ్చు." ఉదాహరణ ఇవ్వండి.

**4.** అరబ్ వసంతం అనగా నేమి?



www.sakshieducation.com

9. సహజ వనరులను వేగంగా సంగ్రహించడం భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలను ఏ విధంగా ప్రభావితం చేస్తుంది? వివరించండి.

## SECTION - III

*4×4=16*

**సూచనలు :** *(i)* క్రింది **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

*(ii)* ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal choice) కలదు.

*(iii)* ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

10. **(A)** తూర్పు కనుమలు మరియు పశ్చిమ కనుమల మధ్య గల భేదములను వివరించండి.

**(లేదా)**

**(B)** "ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు." వివరింపుము.

11. **(A)** క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి వ్యాఖ్యానించండి.

ప్రపంచీకరణ ప్రయోజనాలు అందరికీ సమానంగా పంపిణీ కాలేదు. సంపన్న వినియోగదారులకు, నైపుణ్యం, విద్య, అపార సంపద ఉన్న ఉత్పత్తిదారులకు అది ప్రయోజనకరంగా ఉంది. సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న కొన్ని సేవలు విస్తరించాయి. ఇంకొకవైపున వేలాదిమంది చిన్న ఉత్పత్తిదారులకు, కార్మికులకు వాళ్ళ ఉపాధికి, హక్కులకు భంగం కలుగుతోంది. రెండు పార్శ్వాలున్న ఈ ప్రపంచీకరణను అర్థం చేసుకోవడం ముఖ్యం.

www.sakshieducation.com

**(లేదా)**

**(B)** వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా, అధిక శాతం కార్మికులకు చాలా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత ఉద్యోగాలు తప్పించి మరో దారి లేదు.

**ప్రశ్న :** అవ్యవస్థీకృత రంగం కన్నా వ్యవస్థీకృత రంగం మెరుగైనది అనుకుంటున్నారా? మీ అభిప్రాయం తెలుపండి.

12. **(A)** పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

| దేశం | తలసరి ఆదాయం డాలర్లలో | ఆయుః ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| ఇండియా | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

www.sakshieducation.com



## SECTION - II

5×2=10


**సూచనలు :** (i) క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.


5. పర్యావరణ 'వనరుల సరఫరా విధి' మరియు 'శుద్ధి చేసే విధి' ల మధ్య తేడా తెల్పండి.

6. "కొన్ని సంవత్సరాలు వరుసగా తక్కువ వర్షపాతం ఉన్నా హివారే బజారులో తాగునీటి కొరత ఏర్పడలేదు." కారణాలు తెల్పండి.

7. ప్రక్క పటములో ఇచ్చిన సమాచారాన్ని చదివి మీ పరిశీలనను వ్రాయుము.




8. క్రింద ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.




భారతదేశం–ఉత్తర దక్షిణ, తూర్పు-పడమరల విస్తీర్ణం, ప్రామాణిక రేఖాంశం

(a) భారతదేశపు తూర్పు, పడమర కొసల మధ్య దూరం ఎంత?

(b) భారతదేశంతో సరిహద్దును పంచుకుంటున్న ఏవేని రెండు దేశాల పేర్లు రాయండి.



www.sakshieducation.com

www.sakshieducation.com



1. మానవాభివృద్ధి సూచికలో భారతదేశం కంటే అన్ని విషయాలలో మెరుగైన స్థానంలో ఉన్న దేశం ఏది?
2. మానవాభివృద్ధి సూచిక తయారీలో పరిగణనలోకి తీసుకొనబడే అంశాలు ఏవి?
3. అతి తక్కువ తలసరి ఆదాయం గల దేశాన్ని పేర్కొనండి.
4. మానవాభివృద్ధి నివేదికలో భారతదేశ స్థానం మెరుగుపడడానికి రెండు సూచనలు వ్రాయండి.

**(లేదా)**

**(B)** క్రింది ఇవ్వబడిన సమాచారం ఆధారంగా కమ్మీ చిత్రం గీసి మీ పరిశీలనను వ్రాయండి.

**పట్టిక : భారతదేశ జనాభా – స్త్రీ పురుష నిష్పత్తి**

| క్రమ సంఖ్య | సంవత్సరం | లింగ నిష్పత్తి |
|---|---|---|
| 1. | 1951 | 946 |
| 2. | 1961 | 941 |
| 3. | 1971 | 930 |
| 4. | 1981 | 934 |
| 5. | 1991 | 929 |
| 6. | 2001 | 933 |
| 7. | 2011 | 943 |

www.sakshieducation.com

**13.** ఇవ్వబడిన భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి.

**(A)** (1) ఎవరెస్ట్ శిఖరము

(2) మణిపూర్

(3) మాల్వా పీఠభూమి

(4) లక్షదీవులు

**(లేదా)**

**(B)** (1) థార్ ఎడారిలో ప్రవహించే నది

(2) దక్కన్ పీఠభూమి యొక్క దక్షిణ సరిహద్దు

(3) అత్యల్ప జనసాంద్రత కల్గిన రాష్ట్రం

(4) భారతదేశమును రెండు అర్ధ భాగాలుగా విభజించే అక్షాంశము



www.sakshieducation.com

www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**21T(B)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి ***Part-B*** ప్రశ్న పత్రాన్ని ***Part-A*** జవాబు పత్రానికి జతచేయుము.

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10***

**సూచనలు :**

1. సరి అయిన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒకదానిని Capital Letters ద్వారా బ్రాకెట్లనందు గుర్తించుము.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. **అన్ని** ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

www.sakshieducation.com

### SECTION - IV

*20×½=10 marks*

**14.** సైలెంట్ స్ప్రింగ్ పుస్తకాన్ని రచించినది. [ ]

(A) రాచెల్ కార్సన్ (B) అరుంధతీరాయ్

(C) మేధాపాట్కర్ (D) పై వారెవరూ కాదు

**15.** జీవించే హక్కుని ఇచ్చిన రాజ్యాంగ అధికరణ [ ]

(A) ఆర్టికల్ 21 (B) ఆర్టికల్ 22

(C) ఆర్టికల్ 23 (D) ఆర్టికల్ 24

www.sakshieducation.com

www.sakshieducation.com



16. కృష్ణా నది జన్మస్థానము [ ]

(A) త్రయంబక్ (B) మహాబలేశ్వర్

(C) అమరకంటక్ (D) ముల్తాయి

17. దేశంలో ఒక సంవత్సరంలో ఉత్పత్తి అయ్యే మొత్తం వస్తు సేవల విలువ [ ]

(A) GDP (B) NDP

(C) GNP (D) NNP

18. నైరుతి ఋతుపవనాల వల్ల తక్కువ వర్షపాతం పొందే తీరం [ ]

(A) సర్కార్ తీరం (B) కోరమాండల్ తీరం

(C) ఉత్కళ తీరం (D) కొంకణ్ తీరం

www.sakshieducation.com

19. భారతదేశంలో మొట్టమొదటిసారిగా జనగణన చేపట్టిన సంవత్సరం [ ]

(A) 1872 (B) 1772

(C) 1820 (D) 1773

20. సరళీకృత ఆర్థిక విధానం .......... లో ప్రారంభమైనది. [ ]

(A) 1991 (B) 2000

(C) 1981 (D) 2001

21. ఆది మానవులు నివసించిన భింబేడ్కా రాతి గుహలు క్రింది రాష్ట్రంలో కలవు. [ ]

(A) మధ్యప్రదేశ్ (B) కర్ణాటక

(C) కేరళ (D) మహారాష్ట్ర

22. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచిన మొదటి రాష్ట్రం [ ]

(A) ఆంధ్రప్రదేశ్ (B) కర్ణాటక

(C) తమిళనాడు (D) కేరళ



www.sakshieducation.com

www.sakshieducation.com



23. క్రింద ఇవ్వబడిన వ్యాఖ్యలను పరిగణించండి. [ ]

(1) మొత్తంగా సేంద్రీయ వ్యవసాయానికి మారాలని నిర్ణయించుకున్న మొదటి రాష్ట్రం సిక్కిం.

(2) 100 శాతం సేంద్రియ రాష్ట్రంగా మారే ఇదే పంథాన్ని ఉత్తరాఖండ్ కూడా అనుసరిస్తోంది.

పై వ్యాఖ్యలకు సంబంధించి ఏది సత్యము?

(A) (1) మాత్రమే

(B) (2) మాత్రమే

(C) (1) మరియు (2)

(D) రెండింటిలో ఏదీ కాదు

24. జాతీయ పోషకాహార సంస్థ నెలకొని ఉన్న ప్రదేశం [ ]

(A) చెన్నై (B) హైదరాబాద్

(C) ముంబై (D) ఢిల్లీ

www.sakshieducation.com

25. శీతాకాలపు పంట ఋతువు [ ]

(A) ఖరీఫ్ (B) రబీ

(C) జయాద్ (D) ఏదీ కాదు

26. బంగ్లాదేశ్‌లో పద్మనదిగా పిలువబడుతున్న నది. [ ]

(A) గంగా (B) సింధూ

(C) బ్రహ్మపుత్ర (D) సట్లెజ్

27. క్రింది వానిలో జలసంరక్షణకు తోడ్పడే చర్య [ ]

(A) అనుమతి లేనిదే సాగునీటి కోసం బోరుబావులు త్రవ్వరాదు.

(B) నీరు అధికంగా అవసరమయ్యే చెరుకు వంటి పంటలు పండించరాదు.

(C) త్రాగు, సాగు నీటిని పొదుపుగా వాడాలి.

(D) పైవన్నీ

www.sakshieducation.com

www.sakshieducation.com



**28.** భారతదేశంలో సేవా రంగమునకు సంబంధించిన వ్యాఖ్యలలో సత్యము. [ ]

(A) సేవా రంగం అభివృద్ధి చెందుతుండగా ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి.

(B) సేవా రంగం అభివృద్ధి చెందుతున్నప్పటికి ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా అభివృద్ధి చెందడం లేదు.

(C) సేవా రంగం ఉన్నత విద్యావంతులకు మాత్రమే ఉపాధిని కల్పిస్తున్నది.

(D) G.D.P. లో సేవా రంగం యొక్క వాటా చాలా తక్కువగా ఉంది.

**29.** కులు, కాంగ్రా లోయలు ఈ క్రింది శ్రేణులలో కలవు [ ]

(A) ఉన్నత హిమాలయాలు (B) నిమ్న హిమాలయాలు

(C) శివాలిక్ (D) సహ్యాద్రి

**30.** మాక్‌డోక్ డింపెప్ లోయ క్రింది రాష్ట్రంలో కలదు. [ ]

(A) అరుణాచల్ ప్రదేశ్ (B) సిక్కిం

(C) మేఘాలయ (D) ఆంధ్రప్రదేశ్

**31.** పాఠశాల విద్యా విప్లవం క్రింది రాష్ట్రంలో సంభవించింది. [ ]

(A) అసోం (B) హిమాచల్ ప్రదేశ్

(C) సిక్కిం (D) తమిళనాడు

**32.** క్రింద ఇవ్వబడిన వ్యాఖ్యలను పరిగణించండి. [ ]

(1) భూగోళం వేడెక్కడానికి మానవ చర్యలు ఒక కారణం.

(2) వాతావరణ మార్పు ప్రపంచ స్థాయిలో జరుగుతుంది.

పై వ్యాఖ్యలలో సత్యము

(A) (1) మాత్రమే (B) (2) మాత్రమే

(C) (1) మరియు (2) (D) రెండింటిలో ఏవీకావు

**33.** క్రింది వాటిలో భౌతిక పెట్టుబడి కానిది. [ ]

(A) పనిముట్లు (B) యంత్రాలు

(C) భవనాలు (D) జీతాలు, వేతనాలు


www.sakshieducation.com



www.sakshieducation.com

www.sakshieducation.com

*Attach MAP to the main answer book of Part A*




www.sakshieducation.com